# అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి: మేయర్

కార్పొరేషన్, సెప్టెంబర్ 30: నగరంలోని డివిజన్లు, శివారు డివిజన్లనూ అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. సోమవారం 12వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వంలాగే నగరపాలక సంస్థలో అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలంటే ప్రస్తుత ప్రభుత్వం ఏటా ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు నేరుగా విడుదల చేయాలన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాలేవని తెలిపారు. విలీన గ్రామాల డివిజన్లలో తాగునీటి సరఫరా పనులు ప్రారంభం చేశామన్నారు. పైపులైన్ పనులు వేగవంతంగా పూర్తి చేసి విలీన గ్రామాల ప్రజలకు కూడా ప్రతి రోజు తాగునీరు త్వరలోనే అందిస్తామని తెలిపారు. అంతే కాకుండా

12వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

పెండింగ్ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట రాములు, స్థానిక ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇన్‌చార్జి ఎంఈవో బాధ్యతల స్వీకరణ

గంగాధర, సెప్టెంబర్ 30 : గంగాధర మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా ఏనుగు ప్రభాకర్ రావు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎంఈవోను మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు.

### రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

గన్నేరువరం, సెప్టెంబర్ 30: పాఠశాలల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు గుండ్లపల్లి జ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లవీన సోమవారం తెలిపారు. వారిని ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.


IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT VEMULAWADA

I.A.No. [ 65 ] of 2024
in
O.S.No. [ 19 ] of 2018

Between:
Peggarla Mallesham ...Petitioner/Plaintiff
AND
Peggarla Ravinder & Another ...Respondents/Defendants.

NOTICE

To
Peggarla Ravinder, S/o. Late Hanmaiah, Aged: 51 years, Occ: Business, R/o. Block No. (H.No.) SF-4 of Site-I, Chintakunta village of Karimnagar mandal and district.
...Respondent/Defendant No.1.

Whereas the Petitioner/Plaintiff above named has filed the above Petition vide I.A. for restoration of the above Suit on the file of the Hon'ble Junior Civil Judge' Court at Vemulawada and the above I.A. No. 65 of 2024 in the above Suit is posted to 10-10-2024 for your appearance and Counter.

Thereforer, take notice that the above I.A. No. 65 of 2024 in the above Suit O.S. No. 19 of 2018 on the file of the Hon'ble Junior Civil Judge' Court at Vemulawada is posted to 10-10-2024 for your appearance and Counter. In case of dafault, the Petition will be heard and determined in your absence.

// By Order of the Hon'ble Junior Civil Judge at Vemulawada //
Sd/- A. AJAY KUMAR, Advocate
Counsel for the Petitioner/Plaintiff
R/o. H.No. 2-89, Stambampally V/o, Boinpally M/o, Rajanna Sircilla Dist.
Cell: 80742 07378.



నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-335257

VEHICLE FOR SALE

★MARUTHI SWIFT vdi bsiv-2018 Model. Vehicle No: TS03EU0583, Contact: INDUSIND Bank. Cell: 87905 45692.
NTK-000

ONE SITTING FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189


# కాళ్లరుగుతున్నా కనికరం లేదు

- ఎక్కడి సమస్యలు అక్కడే
- పట్టించుకోని అధికారులు
- ప్రజావాణిలో పలువురి ఆవేదన
- వివిధ సమస్యలపై 247 అర్జీలు

కలెక్టరేట్, సెప్టెంబర్ 30 : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజావాణి చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నామని, అయినా అధికారుల్లో మాత్రం కనికరం కానరావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై స్థానికంగా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో కలెక్టరేట్‌లోనైనా తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో వస్తున్నా.. నిరాశే ఎదురవుతున్నదని వాపోయారు. నెలలు గడుస్తున్నా ఎలాంటి సమాధానం లేకపోవడంతో ఏమి చేయాలో తోచక అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని, అధికారుల నిర్లక్ష్యం వీడి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని వేడుకున్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై 247 దరఖాస్తులు అందించగా, వాటిని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ పరిశీలించి విభాగాల వారీగా ఆయా శాఖల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొందరు అర్జీదారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

### అధికారులే నాభూమి ఇతరుల పేర చేశారు

నా వ్యవసాయ భూమిని కొంత మంది, అధికారులతో కుమ్మక్కయి, లంచాలు ఇచ్చి వారి పేర చేసుకున్నరు. దీనిపై ఆధారాలు సహా పలుమార్లు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కలెక్టరేట్‌లోనైనా నాకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో మూడు నెలల నుంచి వరుసగా ప్రతివారం జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదు చేస్తున్న. నాకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరుగలేదు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలి.

-సామల ఎల్లయ్య,
కొత్తపల్లి, తిమ్మాపూర్ మండలం

### 94 శాతం వైకల్యమున్నా పెన్షన్ రావట్లేదు

సదరం వైద్యపరీక్షల్లో 94శాతం అంగవైకల్యమున్నట్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చినా, నాకు మాత్రం అధికారులు ఇప్పటివరకు అంగవైకల్య పెన్షన్ మంజూరు చేయలేదు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి అర్జీ ఇస్తున్న. అయినా, కనికరం చూపడం లేదు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబంలో జన్మించిన నాకు తల్లిదండ్రులే సర్వం సేవ చేస్తున్నారు. నా తండ్రి కూడా వికలాంగుడే. పెన్షన్ వస్తే కనీసం వేన్నీళ్లకు చన్నీళ్లు తోడన్నట్లు ఉంటాయనుకుంటే, అధికారుల నిర్లక్ష్యం నన్ను మనోవేదనకు గురిచేస్తున్నది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, న్యాయం చేయాలి.

- ఎన్.రేణుక, ఖాజీపూర్, కొత్తపల్లి మండలం

### విద్యుత్ లైన్ తొలగించాలి

నా భూమిలో ఎలాంటి అనుమతుల్లేకుండా అధికారులు విద్యుత్ లైన్ వేశారు. దీనిపై నేను ఇప్పటికే పదిసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన. నాకు ఎలాంటి న్యాయం జరుగలేదు. అయినా, మళ్లీ వచ్చి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన. పోడియం ఎదుట బైఠాయించిన. ఏ అధికారి కూడా నాకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వలేదు.

-సిరిసిల్ల అంజయ్య,
అల్లనూరు, తిమ్మాపూర్ మండలం

అల్ఫోర్స్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న రవీందర్ రెడ్డి, అధ్యాపకులు

శ్రీచైతన్య కళాశాలలో బతుకమ్మలతో హాజరవుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు

వాణీనికేతన్ పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

## ముందస్తు బతుకమ్మ సంబురాలు

కమాన్‌చౌరస్తా/కొత్తపల్లి/ హుజూరాబాద్ రూరల్/చొప్పదండి/ కరీంనగర్ రూరల్/గన్నేరువరం/ గంగాధర, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా నిర్వహించారు. అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలను విద్యాసంస్థల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి ప్రారంభించగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై ఆడిపాడారు. అలాగే, మంకమ్మతోటలోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత, వైస్‌ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. అల్లునూరులోని పారమిత వరల్డ్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలను పారమిత పాఠశాలల డైరెక్టర్ వీయూఎం ప్రసాద్ ప్రారంభించగా, విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అలాగే వాణీనికేతన్ ఇంగ్లిషు మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబురాల్లో భాగంగా పాఠశాల డైరెక్టర్ రేణుక రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. విద్యార్థినులు బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం సింగాపూర్‌లోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ముందస్తు బతుకమ్మ సంబురాల్లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రజిత, అధ్యాపకులు కోమల, శారద, విద్యార్థులు పాల్గొన్నారు. చొప్పదండి పట్టణంలోని ఆకాశ్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ స్వప్న మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సంజీవ్, మహేందర్, నవీన్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కరీంనగర్ మండలం నగునూర్‌లోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల, కరీంనగర్‌లోని ప్రభుత్వ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల, గన్నేరువరం మండలం గుండ్లపల్లి జ్యోతిబా పూలే పాఠశాల, గంగాధర మండలం మధురానగర్ సాయి విన్నర్స్ ఎడ్జ్ పాఠశాలలో మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ఆడిపాడారు.

### ప్రతిమలో నేటి నుంచి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 30: నగునూర్ గ్రామంలోని ప్రతిమ హాస్పిటల్‌లో అక్టోబర్ రొమ్ము క్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యశాల డీన్ వివేకానంద ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1నుంచి 31 వరకు డాక్టర్ అరుణ్‌కతారి బృందం ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. మహిళలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### చల్మెడ ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 30: మొగ్దుంపూర్‌లో సోమవారం చల్మెడ ఆనందరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. వివిధ భాగాలకు చెందిన వైద్యులు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, సెప్టెంబర్ 30: నగరంలో వివిధ రకాల పనులు చేపడుతున్నందున మంగళవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భగత్ నగర్, ముకరంపుర, గీతా భవన్ నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతం, పోలీస్ హెడ్ క్వార్టర్స్, కలెక్టరేట్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ప్రాంతం, ఆర్ఎస్పీ కాలనీ, ఏవోస్ కాలనీ, కశ్మీర్ గడ్డ, టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. అలాగే హెచ్‌టీ, ఎల్‌టీ లైన్ పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు రాంనగర్, మంకమ్మతోట, మార్కండేయ నగర్, ప్రగతి నగర్, సప్తగిరి కాలనీ, శివనగర్, రాజీవ్ పార్క్, హస్నాపూర్ కాలనీ, బతుకమ్మ కాలనీ, టెలిఫోన్ క్వార్టర్స్, సప్తగిరి స్కూల్, సప్తగిరి బైపాస్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### గ్రామాల్లో పొరహక్కుల దినోత్సవం

శంకరపట్నం/ కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 30: శంకరపట్నం మండలం మెట్‌పల్లి, కరీంనగర్ మండలం చామనపల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పొరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అధికారులు పాల్గొని, దళితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

### ఆలయాల పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ

రామడుగు, సెప్టెంబర్ 30: గోపాల్‌రావుపేటలో గ్రామదేవతల ఆలయాల పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ కొనసాగుతున్నది. సోమవారం సుమారు రూ.3లక్షల వరకు దాతలు విరాళాలు అందించారని ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు వెల్లడించారు. గ్రామానికి చెందిన శ్యాంరావు షిండే దంపతులు రూ.55,555, సిరిపురం సత్యనారాయణ దంపతులు రూ.44,444, మచ్చ గంగయ్య దంపతులు రూ.25,555, పంతగాని రాజమల్లు దంపతులు రూ.22,222, అలువాల అంజయ్య దంపతులు రూ.16,666, బుధారపు లక్ష్మీనరసయ్య రూ.12,555, నల్ల లచ్చయ్య దంపతులు రూ. 11,111, మచ్చ మల్లేశం దంపతులు రూ.12,345, సిరిపురం రాములు దంపతులు రూ.15,555, కొలిపాక చంద్రయ్య దంపతులు రూ.12,222, కొలిపాక నాగరాజు దంపతులు రూ.11,116, దూలం ప్రవీణ్ దంపతులు రూ.11,116, కొలిపాక మల్లయ్య దంపతులు రూ.11,116 విరాళాలను అందించారని వివరించారు.

### బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

రామడుగు, సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో సోమవారం బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ వనజతో పాటు ఉపాధ్యాయులను ప్రస్తుత ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కాగా, పాఠశాలను వదిలి వెళ్తున్న ప్రిన్సిపాల్‌తో పాటు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల వీడ్కోలు ఉద్విగ్నభరితంగా కొనసాగింది.

### నేటి నుంచి డీఎస్సీ మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 30 : డీఎస్సీ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించగా, జిల్లాలో 245 పోస్టులు భర్తీకానున్నాయి. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారంలో జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 86, పీఈటీలు 7, లాంగ్వేజ్ పండిట్ 18, ఎస్‌జీటీ 114, స్పెషల్ ఎడ్యుకేటర్ ఇన్ స్కూల్ అసిస్టెంట్ 5, స్పెషల్ ఎడ్యుకేటర్ ఇన్ లాంగ్వేజ్ పండిట్ 15 మొత్తం 245 ఖాళీలు ఉన్నాయి. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లాలో డీఎస్సీ 2024 ద్వారా 245 పోస్టులకు గానూ 1:3 లో ఎంపికైన 735 మంది మెరిట్ అభ్యర్థులకు సంబంధించి నేటి నుంచి 4వ తేదీ వరకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగనున్నది. ఈ కార్యక్రమాన్ని మంకమ్మతోటలోని ధన్గర్‌వాడీ ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎంపికైన అభ్యర్థులకు సమాచారం అందించామని, వారు సంబంధిత ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు మూడు సెట్ల అటెస్టెడ్ కాపీలతో రావాలని ఆయన సూచించారు. కాగా, ఉమ్మడి జిల్లా పరిశీలకురాలిగా ఏ ఉషారాణి వ్యవహరిస్తారు.

### డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ

అఖిల్

తాళ్లపల్లి రజిత

కొత్తపల్లి/ గన్నేరువరం, సెప్టెంబర్ 30 : డీఎస్సీ ఫలితాల్లో ఇద్దరు అభ్యర్థులు అత్యుత్తమ ర్యాంకు సాధించి ప్రతిభ చూపారు. స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య విభాగంలో కరీంనగర్ జిల్లా చింతకుంట గ్రామానికి చెందిన వి. పూర్ణసాయి అఖిల్ రెండో ర్యాంకు సాధించారు. 55 మార్కులతో జిల్లాలో 2వ ర్యాంకు సాధించిన జాతీయ రెజ్లింగ్ క్రీడాకారుడు అఖిల్‌ను జిల్లా క్రీడలు యువజన అధికారి వీ శ్రీనివాస్‌గౌడ్, కరీంనగర్ జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రమేశ్‌రెడ్డి, మహ్మద్ కరీం, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్దన్‌రెడ్డి, కోశాధికారి సిద్ధారెడ్డి అభినందించారు. అలాగే గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రజిత ఎస్‌జీటీ విభాగంలో ఏడో ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఆమెను అభినందించారు.

### సత్యనారాయణ సేవాభావం ఆదర్శనీయం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 30: ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం వైస్ ప్రిన్సిపాల్ పి. నితిన్ ఆధ్వర్యంలో కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గాలి రాజారెడ్డి హాజరై మాట్లాడారు. సత్యనారాయణ సేవాభావం అందరికీ ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, టీజీసీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జరుపుల చిన్న, జీడీసీ పటాన్‌చెరువు ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్, జీడీసీ పెద్దపల్లి ప్రధానాచార్యుడు లక్ష్మీ నర్సయ్య, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి మల్లారం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు ప్రిన్సిపాల్ సత్యనారాయణను సత్కరించారు.

### రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

చొప్పదండి, సెప్టెంబర్ 30: పట్టణంలో సిద్ధార్థ పాఠశాల నుంచి నవోదయ విద్యాలయం వరకు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల మరమ్మతు పనులను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ -భూమారెడ్డి ప్రారంభించారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు కూడా త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు. మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, నాయకులు గుర్రం హన్మంత రెడ్డి, పెరుమండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### మిల్లర్ల ధాన్యం దోపిడీని అరికట్టాలి

శంకరపట్నం, సెప్టెంబర్ 30: ధాన్యం సేకరణ సమయంలో తరుగు పేరిట మిల్లర్ల దోపిడీని అరికట్టాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తాడికల్ సింగిల్ విండో మహా జన సభ సమావేశం సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యంను తరుగు పేరిట మిల్లర్లు దోచుకోవడంతో రైతులు ఎంతగానో నష్టపోతున్నారని, ఈ దోపిడీని అరికట్టాలని పలువురు సభ దృష్టికి తెచ్చారు. దీనిని రైతులు సంఘటితంగా ఎదుర్కోవాలని విండో చైర్మన్ మధుకర్‌రెడ్డి సూచించారు. గోడౌన్ నిర్మాణాల కోసం ఇప్పలపల్లి, ముత్తారం గ్రామాల్లో స్థల కొనుగోలుకు తీర్మానం చేసినట్లు చైర్మన్ తెలిపారు. వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ లత, కార్యవర్గ సభ్యులు, సీవో సతీశ్, సభ్యులు పాల్గొన్నారు.

### హుండీల లెక్కింపు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబరు 30: జిల్లా కేంద్రంలో దేవాదాయశాఖ పరిధిలోని రెండు ఆలయాల హుండీ లెక్కింపు సోమవారం ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ పాము సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆయా ఆలయాల ఈవో నాగారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కట్టరాంపూర్ అభయాంజనేయస్వామి ఆలయ హుండీ ద్వారా రూ. 73,283, జ్యోతినగర్ హనుమాన్ సంతోషిమాత ఆలయ హుండీ ద్వారా రూ. 2,40,909 సమకూరినట్లు పేర్కొన్నారు.

### ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆకస్మిక తనిఖీ

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 30: పట్టణంలోని సూపర్ బజార్ రోడ్‌లో గల నాలుగు ప్రైవేట్ దవాఖానలను హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానల్లో వైద్యం అందిస్తున్న డాక్టర్ల వివరాలు, వారి అర్హత సర్టిఫికెట్లను పరిశీలించారు. జిల్లా వైద్యశాఖ అనుమతి లేకుండా ఎవరూ హాస్పిటల్స్ నిర్వహించడానికి వీల్లేదని హెచ్చరించారు. ఒక బీఏఎంఎస్ వైద్యురాలు అలోపతి వైద్యం చేస్తున్నారన్న ఆరోపణలు రావడంపై నిజానిజాలు తెలుసుకున్నారు. ఆయన వెంట వైద్యఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

### డీసీఎంఎస్ అధికారులపై ఫిర్యాదు

హుజూరాబాద్, సెప్టెంబర్ 30: పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ షెట్టర్ల అద్దె విషయంలో అధికారులు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని దుకాణాల యజమానులు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో నాలుగేండ్లుగా తాము పోరాటం చేస్తున్నామని, వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. ఇక్కడ దుకాణాల యజమానులు అసోసియేషన్ అధ్యక్షుడు ముశం వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు మురికి అనిల్ కుమార్, చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పాకాల రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

### ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 30: జిల్లాకేంద్రంలోని జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇండ్ల స్థలాలకు సంబంధించి ఎన్‌వోసీ ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని పలువురు జర్నలిస్టులు సోమవారం ప్రజావాణిలో డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

### పుస్తకాల వితరణ

సైదాపూర్, సెప్టెంబర్ 30: మండలకేంద్రంలోని వెన్కేపల్లి జడ్పీహెచ్ఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, లైబ్రరీలకు రిటైర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ వెటర్నరీ డాక్టర్ కాయిత వెంకట్ వివిధ పుస్తకాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా వెంకట్‌ను ప్రముఖ వ్యాపారి పుల్లూరి వేణుగోపాల్ సన్మానించారు. కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పల్లేరు వీరస్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బూర భిక్